క్లుప్తంగా

గృహ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న శ్రీహరిగోపాల్

సంజామల: గృహ నిర్మాణాలు సకాలంలో త్వరగా పూర్తి చేసుకోవాలని నంద్యాల డివిజినల్ హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ అన్నారు. శనివారం పేరుసోముల, రామిరెడ్డిపల్లె, ఆకుమల్ల, ముక్కమల్ల లేఅవుట్లను ఏఈ బాల చంద్రడుతో కలసి తనిఖీ చేశారు. ఈఈ మాట్లడుతూ లబ్ధదారులు ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకుని సొంతింటి కల సాకారం చేసుకోవాన్నారు. ఎన్నికల కోడ్‌కు బిల్లులకు ఏటువంటి సంబంధంలేదని, నిర్మాణాలు పూర్తి చేసుకుంటే మంజూరు అవుతాయని ఈఈ తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్ రెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

బిజ్జం సత్యంరెడ్డి వర్ధంతి

కోవెలకుంట్ల: వైఎస్సార్‌సీపీ నేత, పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథిరెడ్డి తండ్రి బిజ్జం సత్యంరెడ్డి 24వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. స్థానిక బిజ్జం కార్యాలయంలో ఆ పార్టీ నాయకుడు మారం భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజ్జం సత్యంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పోతం రాంమోహన్‌రెడ్డి, అమడాల భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంట మాస్టర్ మృతి

సంజామల: మండల కేంద్రం సంజామలలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో వంట మాస్టర్‌గా పని చేస్తున్న బాల స్వామి(55) శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందాడు. వసతి గృహం అధికారి మునిరాజు సంజామల చేరుకుని బాల స్వామి మృతదేహానికి నివాళులర్పించారు. ప్రభుత్వం తరుపున దహన సంస్కారాల నిమిత్తం రూ.25 వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతినికి భార్యతోపాటు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు

బేతంచెర్ల: పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లుగా నాల్గవ తరగతి విద్యార్థి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం కైవసం చేసుకున్నాడు. పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త గుండా గోపాల్ మనవడు గుండా అయాన్ నాల్గవ వతరగతి చదువుతున్నాడు. 100నుంచి 1 వరకు వెనుక నుంచి అంకెలను అతివేగంగా కేవలం 37 సెకండ్ల, 93 మిల్లీ సెంకెడ్స్‌లో చెప్పి ఈ రికార్డు కైవసం చేసుకున్నాడు. ఈసందర్భంగా విద్యార్థికి ఇండియా బుక్ రికార్డు ప్రశాంసా పత్రం, మెడల్‌ను ప్రదానం చేశారు. గుండా అయాన్ ను పలువురు అభినందించారు.

రూ. 2 లక్షలు స్వాధీనం

ప్యాపిలి: మండల పరిధిలోని పోతుదొడ్డి వద్ద ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి శనివారం వాహన తనిఖీ నిర్వహించారు. అనంతపురం జిల్లా గుత్తి వైపు నుంచి డోన్ వైపు వెళ్తున్న ఓ కారులో వెంకటేశ్ అనే వ్యక్తి వద్ద రూ. 2 లక్షలు ఉండడాన్ని గుర్తించారు. నగదుకు సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

యువతి అదృశ్యం

బేతంచెర్ల: పట్టణంలోని తహసీల్దార్ కా ర్యాలయ సమీపాన నివాసం ఉండే ఓ యువతి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువతి శుక్రవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకి తెలియలేదు. యువతి తమ్ముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ మాసుం బాషా శనివారం తెలిపారు.

మంచి నీటి సరఫరాలో రెండు రోజులు అంతరాయం

డోన్ టౌన్ : పట్టణానికి మంచి నీటిని సరఫరా చేసే ప్రధాన నీటి వనరులైన గాజులదిన్నె ప్రాజెక్టు పైపులైన్ లీకేజీ మూలంగా ఆది, సోమవారం మంచినీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరామ్ తెలిపారు. కృష్ణగిరి మండలం చుంచుఎర్రగుడి, సంగాల, ఆగవేళి, కోటకొండ గ్రామాల మధ్య రెండు చోట్ల లీకేజీ కావడంతో మరమ్మతులు చేపడుతున్నామన్నారు. 23వ తేదీ నుంచి మంచినీటి సరఫరా చేస్తామని, నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆయన ప్రజలను కోరారు.

నేడు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఎన్నికల ప్రచారం, రోడ్‌షో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి తెలిపారు. అబ్దులాపురం, కోర్నపల్లె, తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లె గ్రామాల్లో రోడ్‌షో, ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు.

రెండు నామినేషన్ల దాఖలు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె నియోజవర్గ టీడీపీ శాసన సభ అభ్యర్థులుగా రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి బీసీ ఇందిర తమ నామినేషన్ పత్రాలను శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావుకు అందజేశారు.

పల్లెల్లో చిచ్చు పెట్టడం మీ నైజం !

- డోన్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం మా లక్ష్యం
- ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి



ఉడుములపాడు మహిళలతో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ : తమ అడ్డా డోన్ నియోజకవర్గం అని చెప్పుకునే ఆ రెండు ప్రధాన కుటుంబాల నైజం పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టడమేనని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. అభివృద్ధి పథంలో నడిపించడం తమ నైజమని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో డోన్ నియోజకర్గం రూపురేఖలు మారిన తీరు ఇందుకు నిదర్శనమన్నారు. అర్ధ శతాబ్దానికి పైగా హత్యా రాజకీయాలు నడిపి మారణహోమం సృష్టించారే తప్పా... చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. మండల పరిధిలోని ఉడుములపాడు, వెంకటనాయునిపల్లె, సోంపురం, జగదుర్తి, వెంకటాపురం, తాటిమానుకొత్తూరు, గుమ్మకొండ గ్రామాల్లో శనివారం మంత్రి బుగ్గన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బద్దల రాజ్‌కుమార్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మల్లెంపల్లె రామచంద్రుడు తదితరులతో కలిసి మంత్రి బుగ్గన ఆయా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల ప్రజలు, అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేకించి మహిళలు మంత్రికి హారతులు పట్టి, తిలకందిద్ది స్వాగతించారు. యువత గజమాలలతో మంత్రిని సత్కరించి గ్రామాల్లోకి తీసుకెళ్లారు. ప్రతిఒక్కరికీ మంత్రి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఐదేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు.

మంచి పనులే శాశ్వతం

ప్రజలకు ఉపయోగపడే మంచి పనులు చేస్తే శాశ్వతంగా ప్రజల హృదయాల్లో స్థానం ఉంటుందని మంత్రి బుగ్గన అన్నారు. కేవలం మూడేళ్ల కాలంలో నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే పులివెందులతో సమానంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కుట్రల కూటమికి డోన్‌లో జరిగిన అభివృద్ధి కనిపించకపోవడం దారుణమన్నారు. దశాబ్దాలుగా ప్రజల అండదండలతో అనేక ఉన్నత పదవులు పొందిన కోట్ల, కేఈ కుటుంబాలు ఏ ఒక్క శాశ్వతమైన పని చేసిన దాఖలాలు లేవని బుగ్గన ధ్వజమెత్తారు. తమ సొంత గ్రామమైన లద్దగిరి కూడా రోడ్డు వేసుకోలేని అసమర్థుడు కోట్ల అని ఆయన దుయ్యబట్టారు.

పదిహేనేళ్లు ఎక్కడున్నారు ?

2009 ఎన్నికల్లో ఓటమి చెందిన తర్వాత డోన్‌ను వదిలి పారిపోయిన కోట్ల, కేఈ కుటుంబ సభ్యులు ప్రజల బాగోగులను ఏనాడైనా పట్టించుకున్నారా అని బుగ్గన ప్రశ్నించారు. అర్ధ శతాబ్దానికి పైగా ఈ ప్రాంతం ప్రజలు రెండు కుటుంబాలను నెత్తిన పెట్టుకొని పూజిస్తే కాలితో తన్ని తమ సొంత గ్రామాలకు వెళ్లి తిరిగి చూడని విషయం వాస్తవం కాదా అని నిలదీశారు. ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన చరిత్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పథకాలను మరింత వేగంగా చేపట్టేందుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు గెలిపించాలని మంత్రి బుగ్గన ప్రజలను కోరారు.

మహిళలను మోసగించింది బాబే ...

2014 ఎన్నికల్లో ఏడాదికి 12 సిలిండర్లు, రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ, మహాలక్ష్మి పథకం పేరుతో ఆడపిల్ల పుడితే రూ.25వేలు ఇస్తామని ఆశచూపి అధికారంలోకి వచ్చిన టీడీపీ నేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాగానే మహిళలకు పంగనామాలు పెట్టిన విషయాన్ని బుగ్గన గుర్తు చేశారు. నేడు మరలా తిరిగి రాష్ట్రంలో అధికారం చేపట్టాలనే కాంక్షతో అనేక అబద్దాలను ప్రచారం చేస్తూ ఊరూరా ఊరేగితున్నారని మంత్రి బుగ్గన మండిపడ్డారు. ఇలాంటి నాయకులు వచ్చే ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని మంత్రి ప్రజలను కోరారు.

స్వార్థపరులతో ఎప్పటికైనా నష్టమే!





మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన వెంకటనాయునిపల్లె గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీలో చేరిన ధర్మవరం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు

డోన్ : స్వార్థపరులతో ఎప్పటికైనా పార్టీకి నష్టమేనని, అలాంటి వ్యక్తులు వెళ్లినంత మంచిదేననిఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. స్వార్థరాజకీయాలకు పాల్పడే వ్యక్తులు గురించి ఆలోచించమని, వైఎస్సార్‌సీపీలో స్వచ్ఛంద సేవకులైన కార్యకర్తలు, నాయకులు నిండుగా ఉన్నారన్నారు. మండలంలోని వెంకటాపురం, తాటిమానుకొత్తూరు, జగదుర్తి, గుమ్మకొండ, ఉడుములపాడు, వెంకటనాయునిపల్లె గ్రామాలలో శనివారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం, వెంకటనాయుని పల్లె, జగదుర్తి గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి బుగ్గన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన వెంకటనాయునిపల్లె సర్పంచ్ ఎంతో సహకారం అందజేశామని, అయినా మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాని విమర్శించారు. గ్రామంలో మంచినీటి సమస్యను కూడా తీర్చలేకపోయారన్నారు. రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జికి పంచాయతీ ఆమోదం తెలిపే తీర్మానాన్ని చేసి ఆ నెపాన్ని మాపై నెట్టేందుకు ప్రయత్నించారని బుగ్గన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రజాద్రోహులందరూ పార్టీ నుంచి వెళ్లిపోవడంతో వైఎస్సార్‌సీపీ పునీతమైందన్నారు. మంత్రి వెంట వెంకటాపురం సర్పంచ్ బోయ రాణి, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, ఉడుములపాడు ఎంపీటీసీ సుమిత్రమ్మ, నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మరెడ్డి, పెద్దిరెడ్డి, నడిపి మద్దిరెడ్డి, జయచంద్రుడు, అల్లాభకాస్, మధు, తిరుమలరెడ్డి, తాటిమానుకొత్తూరు, నాయకులు సుంకన్న, చంద్ర, ఎరుకలి జయచంద్ర, రాజు, శివానందరెడ్డి, మోహన్‌రెడ్డి, అల్లాభకాస్, రాముడు, నందకిశోర్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బాలరంగారెడ్డి, సోమేష్ యాదవ్, హరిజన రంగడు, గుమ్మకొండ గ్రామ నాయకులు సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బోయ హనుమన్న ఉన్నారు.

ధర్మవరం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

ధర్మవరం గ్రామానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీని వీడి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్ల శ్రీనివాసులు, బోయ శ్రీరాములు, తిమ్మారెడ్డి, మహేశ్వరరెడ్డి, బోయ రంగనాయకులు, పులేంద్రల ఆధ్వర్యంలో శివ, రంగస్వామి, రామాంజనేయులు, షేక్ బాషా, రమణ, నాయుడు, రామక్రిష్ణ, ఖాదర్ బాషా, రాజు, మల్లయ్య, రాజేష్, బాషా, గోపాల్, సురేంద్రరెడ్డి, వేణుగోపాల్, శకీల్, శ్రీను, బుగ్గడు, క్రిష్ణ, భాస్కర్, వెంకటేష్, పులికొండ, గన్ని వాసు, చిన్న, ఆంజనేయులు, దస్తగిరి, మద్దిలేటి, ఎలీస్, సుంకన్న, మద్దమ్మ, ఎల్లా శేషమ్మ, వరాలు, సునీత, గజేంద్ర ప్రసాద్ తదితరులకు మంత్రి బుగ్గన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

వెంకటనాయునిపల్లె గ్రామానికి చెందిన 30 కుటుంబాలు

మంత్రి బుగ్గన సమక్షంలో వెంకటనాయునిపల్లె గ్రామానికి చెందిన 30 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామ నాయకులు రాంకుమార్, ఎంపీటీసీ జానకిరాం, రమణ, పెద్దిరాజు, తిరుపాలు, సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు తలారి నాగేశ్వర రావ్, చిన్న వెంకట్రాముడు, ప్రసాద్, బాలరాజు, రామక్రిష్ణ, అశోక్, ప్రభాకర్, చిన్న నాయుడు, సుదర్శన్‌నాయుడు, చంద్రముని, రంగన్న, సుదర్శన్, సురేష్, శ్రీనివాసులు, ఇబ్రహీం, సురేంద్ర, సోమశేఖర్, ఎల్లరాముడు, హరిజన మసాల ఈరన్న, నాగమయ్యతో పాటు మరో 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. అదేవిధంగా జగదుర్తి గ్రామానికి చెందిన మురళీధర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి మంత్రి బుగ్గన సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు.

ప్రలోభ పెట్టి కండువాలు వేశారు



వైఎస్సార్‌సీపీలో చేరిన వెలగటూరు నాయకులు

కోవెలకుంట్ల: ఆటో లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్, డబ్బుల రూపంలో ప్రలోభ పెట్టి బలవంతంగా టీడీపీ కండువాలు వేశారని మండలంలోని వెలగటూరు గ్రామానికి చెందిన నాయకులు తెలిపారు. టీడీపీలో చేరిన 24 గంటల్లోనే గ్రామానికి చెందిన ముద్దం వెంకటసుబ్బారెడ్డి, పసుపల బుజ్జిబాబు, పసుపల బాబు, ఓరకంటి భాస్కర్, అందె అజిత్‌కుమార్‌రెడ్డి పూల మనోహర్ శనివారం సర్పంచ్ ఎల్వీ సుధాకర్ రెడ్డి సమక్షంలో తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ డబ్బుల ఎరచూపి పార్టీ కండువాలు వేశారన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎల్వీ సుధాకర్‌రెడ్డికి మద్దతుగా తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, కొనిదేల మధుసూదన్‌రెడ్డి, ఆవుల సురేష్, బైరేని నవీన్‌కుమార్, మనోహర్, రాజశేఖర్, మహేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గ్రామాల అభివృద్ధి



ప్రచారం నిర్వహిస్తున్న బుగ్గన అర్జున్‌రెడ్డి

ప్యాపిలి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిన్నపొడిళ్ల, ఓబులదేవరపల్లి తదితర గ్రామాల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. బుగ్గన అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల రూపురేఖలే మారిపోయాయన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

బేతంచెర్ల: ప్రజా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగించారని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని హెచ్ కొట్టాల, కొమ్మారి కొట్టాల గ్రామాల్లో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరక్టర్ బాబుల్‌రెడ్డి, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామ చంద్రుడు, సర్పంచ్ వెంకటలక్ష్మమ్మ, ఎంపీటీసీ రత్నమ్మ ఆధ్వర్యంలో ఆయన ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా బుగ్గన అర్జున్‌రెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రంగస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, గూని నాగరాజు, లక్ష్మిరెడ్డి, వెంకటేశ్వర్లు, దివాకర్, రవి, రమణ, ఎల్లా కృష్ణ, సుంకన్న, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీతో చేతులు కలిపిన టీడీపీని ఓడించండి



ఎస్ గుండాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ముస్లిం పెద్దలు

డోన్ : ముస్లిం మైనార్టీ అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలను కాపాడే సమర్థత ఒక్క వైఎస్సార్‌సీపీకే ఉందని ముస్లిం మతపెద్ద అక్బర్‌బాషా తెలిపారు. శనివారం మండలంలోని తాడూరు, ఎద్దుపెంట, చనుగొండ్ల, గుండాల గ్రామాలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ముస్లిం పెద్దలు ఎన్నికల ప్రచారం చేశారు. అక్బర్ బాషా మాట్లాడుతూ మతతత్వ పార్టీతో చేతులు కలిపిన టీడీపీని ఓడించాలని, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు షాధిక్, మెకానిక్ సేట్, షేక్షావలి, ముబారక్, మౌలాలి, సుభాన్, మాబు, డ్రైవర్ మహమ్మద్, మాబాషా, హాజీపీరా, హాఫీస య్యద్ బాషా, సయ్యద్ హుసేన్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం



ప్రచారం నిర్వహిస్తున్న కాటసాని జయమ్మ

కొలిమిగుండ్ల: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ పేర్కొన్నారు. శనివారం రెండో రోజు కనకాద్రిపల్లెలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్లలో నియోజవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ దస్తగిరి,కపిరాజు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



వృద్ధురాలితో మాట్లాడుతున్న రాజేష్

డోన్ టౌన్ : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు వర్తింపజేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు కురుకుందు హరి, పట్టణ యూత్ విభాగం అధ్యక్షుడు ఆర్‌ఈ రాజవర్ధన్, కౌన్సిలర్లు నాగేంద్ర, ఆర్ట్ రమణ, దినేష్‌గౌడ్, సుంకన్న, మిట్టా రవి, పాలుట్ల రఘురాం తదితరులతో కలిసి శనివారం ఆయన ఏడవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, ఫరీద్ పాల్గొన్నారు.

ఎంత మంది ఏకమైనా.. వైఎస్సార్‌సీపీదే విజయం

- ఎమ్మెల్యే కాటసాని, జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి



మెట్టుపల్లె రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పక్కన ఎర్రబోతుల పాపిరెడ్డి, చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి

కొలిమిగుండ్ల(అవుకు): ఎన్ని పార్టీలు, ఎంత మంది ఏకమైనా రానున్న ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. అవుకు మండల పరిధిలోని రామవరం, మెట్టుపల్లె, శింగనపల్లె, ఓబుళాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అవుకు మండల అధ్యక్షుడు కాటసాని తిరుపాల్‌రెడ్డి, ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డితో కలిసి వారు ఎన్నికల ప్రచారం, రోడ్‌షోలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ సీఎం అయ్యాక గ్రామస్థాయిలోనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి పాలనను ప్రజలకు చేరువ చేశారన్నారు. ఈఐదేళ్లలో గ్రామాల్లో సంక్షేమంతో పాటు అంతే స్థాయిలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందామని ప్రజలకు ప్రజలకు పిలుపునిచ్చారు.

కష్టం వస్తే పలికే నాయకుడిని ఎన్నుకోండి

ఎళ్లవేళలా అందుబాటులో ఉండి కష్టం వస్తే పలికే నాయకుడిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలను కోరారు. అభివృద్ధి నిరోధకుడైన టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రైతులను ఆదుకునేందుకు గోరుకల్లు,అవుకు రిజర్వాయర్‌లకు నాలుగేళ్ల పాటు పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశామన్నారు. గుండ్లశింగవరం-రామవరం వరకు రోడ్డు నిర్మాణం కోసం గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రూ.8కోట్లు మంజూరు చేయించానన్నారు. అయితే 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన బీసీ రోడ్డు నిర్మించకుండా అడ్డుకున్నాడని ధ్వజమెత్తారు. ఎన్నికల ప్రచారానికి బీసీ వస్తే ఎందుకు అభివృద్ధి పనులు అడ్డుకున్నారో తెలుపాలని అని నిలదీయాలని ప్రజలను కోరారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు తనతోపాటు ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, చల్లా విక్రాంత్‌రెడ్డి, వాయునందన్‌గౌడ్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కొలిమిగుండ్ల(అవుకు): అవుకు మండల కేంద్రంలోని మండపం వీధిలో టీడీపీకి షాక్ తగిలింది. శనివారం రాత్రి బలిజ,యాదవ సామాజిక వర్గాలకు చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. గుంతనాల మహేష్,కనిగిరి చిన్న సుబ్బయ్య, మల్లిఖార్జున, గుంతనాల ప్రసాద్,శివ, నాగేంద్ర, నాల రామసుబ్బయ్య, ఉమామహేశ్వరి, ఉమాదేవి,కనిగిరి నర్సయ్య, శ్రీను, విజేయుడు, పెద్ద శేషన్న, నడిపి శేషన్న, నాగన్న,కనిగిరి పెద్ద సుబ్బయ్య, పెద్ద నరసింహ, అంజనమ్మ, దేవి, లక్ష్మి,రామాంజనమ్మ తదితరులకు ఎమ్మెల్యే కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బుగ్గ రామచంద్రుడు, రామన్న, కంపిలి నారాయణ, నీరుకట్టు కిట్టు, హరి, బుగ్గ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాం

బేతంచెర్ల: ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో నగర పంచాయతీలోని కాలనీల్లో మౌలిక వసతుల కల్పించామని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని వడ్డెపేట కాలనీల్లో మహిళల సౌకర్యార్థం రూ.13 లక్షలతో నిర్మించిన వెట్ లెట్రిన్ నిర్మాణాన్ని వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీ కృష్ణ, కౌన్సిలర్ కోట్ల మధుసూదన్‌తో కలిసి ఆయన పరిశీలించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బనగానపల్లె రూరల్ : బనగానపల్లె మండలంలోని నందివర్గం పోలీసు స్టేషన్ పరిధిలోని టంగుటూరు గ్రామ సమీపంలో వేపచెట్టు కింద పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తిరుపాల్ శనివారం తెలిపారు. పేకముక్కలతో పాటు నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ తెలిపారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

బనగానపల్లెరూరల్ : అగ్నిమాపకశాఖ వారోత్సవాలు ముగిశాయి. ఈ మేరకు స్థానిక అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమలో బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ కిశోర్‌కుమార్, ఫైర్ ఆఫీసర్ నరసింహులు మాట్లాడారు. అగ్ని ప్ర మాదాల నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డీఎం సూచించారు.

పంట మార్పిడి విధానం పాటించాలి

బనగానపల్లె రూరల్ : రైతులు సాగులో పంట మార్పిడి విధానం పాటించాలని కృషివిజ్ఞాన కేంద్రంసినియర్ ప్రధాన శాస్త్రవేత్త ధనలక్ష్మీ సూచించారు. శనివారం యాగంటిపల్లె గ్రామ సమీపంలో ఉన్న కేవీకేలో రైతులకు పరిరక్షణ వ్యవసాయంపై అవగాహన సదస్సు జరిగింది. ఆమెతోపాటు శాస్త్రవేత్తలు సుధాకర్, బాలరాజు, ఆదినారాయణ, లక్ష్మీప్రియ పంటమార్పిడి లాభాలను వివరించారు.

మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

డోన్ టౌన్ : పట్టణంలోని కూరగాలయ మార్కెట్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరామ్ పరిశీలించారు. మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన వ్యాపారులకు సూచించారు. అనంతరం మార్కెట్ సముదాయంలో వ్యాపారస్తులు, ప్రజల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించి త్వరగా పూర్తి చేయించాలని గుత్తేదారులకు సూచించారు.

నేడు మంత్రి బుగ్గన రోడ్‌షో

బేతంచెర్ల: మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదివారం బేతంచెర్ల పట్టణంలో రోడ్‌షో నిర్వహిస్తారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డి తెలిపారు. ఉదయం 7గంటలకు పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం, మసీదులో ప్రార్థనలు నిర్వహించి కోటపేట, చాకలిపేట మీదుగా మంత్రి రోడ్‌షో సాగుతుందన్నారు. సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల అనంతరం వడ్డెపేట, దుర్గాపేట, బోయపేట, గౌరిపేట, జెండాపేట, బైటిపేట, పాత బస్టాండు మీదుగా మెయిన్ బజారు వరకు రోడ్ చేపడుతారన్నారు. సాయంత్రం 4 గంటలకు పాత పోస్టాఫీస్ లైన్, శ్రీనగర్ కాలనీ, కొత్త బస్టాండు, సబ్ రిజిస్ట్రార్ కా లనీ, హనుమాన్‌నగర్, సంజీవనగర్ కాలనీ మీ దుగా మంత్రి రోడ్‌షో నిర్వహిస్తారని తెలిపారు.

18మంది వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

కోవెలకుంట్ల: మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 18 మంది వలంటీర్లు శనివారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. కలుగొట్లలో 12 మంది, సొదరదిన్నెలో ముగ్గురు, బిజనవేముల, కోవెలకుంట్ల గ్రామ సచివాలయాల పరిధిలో ముగ్గురు చొప్పున రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సయ్యదున్నీసాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండడంతో స్వచ్ఛందగా పోస్టులకు రాజీనామా చేశామన్నారు.

బనగానపల్లె : మండలంలోని తమ్మడపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని 11 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నారాయణకు శనివారం అందజేశారు. వలంటీర్లు వెంకటేష్‌నాయక్, సురేంద్ర,రవీంద్ర, ముత్యాలు,రామచంద్రుడు, మధురిక రాణిలతో పాటు మొత్తం 11 మంది రాజీనామా చేశారు.

ప్యాపిలి: మండల పరిధిలోని జలదుర్గం గ్రామానికి చెందిన ఐదుగురు వలంటీర్లు, మెట్టుపల్లికి చెందిన 14 మంది శనివారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ సాయిమనోహర్‌కు అందజేశారు. ప్రజలకు నిస్వార్థంతో సేవ చేస్తున్న తమపై కొందరు రాజకీయ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం బాధించిందన్నారు. దీంతో రాజీనామా చేసినట్లు వలంటీర్లు మధు, హుసేన్‌వలి, షమీనా, హరి, రవికుమార్, సుధాకర్, మల్లేశ్వరయ్య, ఇమాంవలి, ఆనంద్ తదితరులు తెలిపారు.